కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
మంగళవారం 15 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పంచాయతీ సెక్రటరీల ఫోరం ఏకగ్రీవం



3

# మహోన్నతుడు డా.బీఆర్ అంబేద్కర్

- టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి
- టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బీ అర్ అంబేద్కర్ జయంతి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓస్' ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఓస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఏప్రిల్ 14, భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంస్కర్త, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నాము. అంబేద్కర్ గారు అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం, మిగతా 2లో..



## కేంద్ర జల సంఘం అవార్డుల్లో సంచలనం

- పేరూరు సైట్‌కు జాతీయ స్థాయి ప్రథమ బహుమతి
- హైడ్రోలాజికల్ పరిశీలన నిర్వహణలో అత్యుత్తమ ర్యాంక్
- హర్షం వ్యక్తం చేస్తున్న పేరూరు సైట్ ఉద్యోగులు

5



## అంబేద్కర్ స్ఫూర్తితోనే.. కేసీఆర్ పదేళ్ల సుపరిపాలన



4

## రాజ్యాంగ సభా..? రాజకీయ సభా..?

- పాఠశాల వేదికలో ప్రధాని పై విమర్శలా..?
- విద్యావ్యవస్థ కు అవమానమే...
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆగ్రహం



4

## వరంగల్ సభకు ఉత్సాహంగా కదలండి: వద్దిరాజు

4



# మహోన్నతుడు డా.బీఆర్ అంబేద్కర్

(మొదటిపేజీ తరువాయి..)

సమానత్వం కోసం, న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి. అంబేద్కర్ గారు అస్పృశ్యత, కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలను ఎదిరించి, రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించారు. "విద్య, సంఘటన, సమరం" అనే ఆయన సూత్రాలు చెడు ఆలోచనలను అంతం చేసి, సమాజంలో ఐక్యతను పెంపొందించాయి అన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జయంతి సందర్భంగా, అంబేద్కర్ గారి



సిద్ధాంతాలను గుర్తు చేసుకుందాం. విద్య ద్వారా సామర్థ్యం పెంచుకుని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే దిశగా అడుగులు వేద్దాం. ఆయన ఆశయాలను సాకారం చేయడమే ఆయనకు నిజమైన నీరాజనం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, సహాధ్యక్షులు దుర్గాప్రసాద్, జైపాల్ విజయ్ కుమార్, ఆయుష్ ప్రకాష్, శ్రీధర్ సింగ్, శ్రీకాంత్, కరణ్ సింగ్, చంద్రశేఖర్, హరికృష్ణ కోనార్, ఎర్రమల్ల శ్రీనివాస్, విజయ, రుక్మారావు, రవి కుమార్, దిలీప్,విజయ్, మన్మదరావు, టీఎన్జీఓస్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెజ్జంకి. ప్రభాకరాచారి, పోలవరపు వీరాంజనేయులు, నగర కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత భారతరత్న డా బి ఆర్ అంబేద్కర్...బీజేపీ నేత గల్లా





**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాని మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చింతకాని మెయిన్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ దగ్గరకి పూలదండ వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కోరిపల్లి శీను, అనగాని రామారావు, మాజీ మండల అధ్యక్షుడు ఆలస్యం వీరప్రసాద్, మోర్చా మండల అధ్యక్షులు చిర్రా నాగరాజు, యువమోర్చ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ జయంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ సీఐ పి నాగయ్య , ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారులు బి వీరన్న నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య ఉపేంద్ర



బాయి, బి. జ్యోతి, ఉపాధ్యక్షులు కే. స్పందన, విజయ లు మాట్లాడారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా చిటపటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదని అన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విషమ పరిస్థితి ఏర్పడిందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భవిష్యత్ తరాలకు కూడా అందాలంటే మన రాజ్యాంగం మన ప్రజాస్వామ్య దేశంలో వర్ధిల్లే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల, ఝాన్సీ, దుర్గాభవాని, పీ లక్ష్మీ, కవిత, లలిత, శ్రీదేవి, కే లక్ష్మీ ,అమృత, సంధ్య, నాగలక్ష్మి, రమణి, జ్యోతి, స్వాతి, సుశీల, లక్ష్మీబాయి, రారా దేవి, అన్నమ్మ , విజయ భాయి, చంద్రావతి, రవీందర్, వీరన్న, నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరానగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతరత్న డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 134 జయంతి వెంకటేశ్వరానగర్ యు పి హెచ్ సి లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దేవిశ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుట్టినరోజు వేడుకను నిర్వహించారు. అలాగే సిబ్బంది కూడా చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన భారత జాతి కోసం కష్టపడ్డారని కేవలం ఎస్ సి ఎస్ టి, బి సి లకోసం పాటుపడలేదని యావత్ జాతి అభ్యున్నతికోసం ఆయన పనిచేసారన్నారు. ఆయన కొందరివాడు కాదన్నారు ఈ కార్యక్రమంలో జడ్ ఎస్ జయపాల్, శారదా, ప్రసన్న, రహీం బీ, కావ్య, శశిరేఖ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- **హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి..**
- **ఎస్సి హాస్టల్ (బి)లో ఘనంగా అంబేద్కర్ జయంతి**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

నవభారత నిర్మాణంలో భాగంగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామ్య విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని తన మేధస్సు ద్వారా రూపొందించి వెలకట్టలేని రాజ్యాంగాన్ని భారత పౌర సమాజానికి అందించిన మహాత్ముడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు అని, ఇలాంటి మహోన్నత వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్ పేరు భూమి, ఆకాశం, సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఆయన కీర్తి వెలుగొందుతూనే ఉంటుందని హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కొనియాడారు. ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్ (బి)లో, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో సోమవారం నవభారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి జీవిత







విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని ఆటంకాలు వచ్చినా, బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో చదువును కొనసాగించాలని, భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదగాలని వివరించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, భారత రాజ్యాంగం ప్రతులను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది జీ.నరేష్, జి.వెంకన్న, ఎ.విజయ్, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీల ఫోరం ఏకగ్రీవం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీఎన్జీఎస్ యూనియన్ కు అనుబంధంగా ఖమ్మం జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల ఫోరం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ వ్యవహరించారు. సింగిల్ సెట్ నామినేషన్లు దాఖలు కావడంతో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల ఫోరం ఏకగ్రీవంగా కమిటీ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రి తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ సెక్రెటరీల ఫోరం కార్యవర్గాన్ని టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ అభినందించారు. పంచాయతీ సెక్రటరీల సమస్యలు పరిష్కరించడంలో వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు. టిఎన్జీవోస్ యూనియన్ బలోపేతానికి పంచాయతీ సెక్రెటరీలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బలరాం, ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ టిఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు



దుర్గాప్రసాద్ పాల్గొన్నారు నూతనంగా ఎన్నికైన పంచాయతీ సెక్రటరీల కమిటీ ఫోరం అధ్యక్షులుగా ఎండి ఫజల్, కార్యదర్శిగా ఎం.రామారావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి.సైదులు కోశాధికారిగా ఎస్.వినోద్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఎం గాంధీ నాయక్, కే.ఉపేందర్, భారతి జాయింట్ సెక్రటరీలుగా





కే.వంశీ ఎన్.రఘు ఎస్ అనిత, ఆఫీస్ సెక్రటరీగా ఎన్. ఉదయ్ స్పోర్ట్స్ సెక్రటరీగా పి .శ్రీనివాస్ పబ్లిసిటీ సెక్రటరీగా పి .వేణుగోపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం .రవి ప్రసాద్ ఈసీ మెంబర్లుగా రమేష్, ఏ. సురేష్ ,విజయ్ వీ. నరసింహారావు ఎన్నికయ్యారు.

## రాహుల్‌ను ప్రధానిని చేద్దాం...

- డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గంలోని ఖమ్మం నగర 28,29 డివిజన్ల లో గజ్జల లక్ష్మీ వెంకన్న కొప్పేర సరిత ఉపేందర్ ల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించనైనది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈ దేశానికి మహాత్మా గాంధీ ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, అలాగే కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట కృషిని,త్యాగాన్ని, ప్రతి బూత్ లోని ప్రతి గడపకు చేర వేస్తూ, ఇప్పటి యువతరానికి రాజ్యాంగ పరిరక్షణ పై వివరిస్తూ, ఈనాడు బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వారు రాజ్యాంగ సూక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరును ప్రజలకు వివరించారు, అదే విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్వరిత గతిన కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలును అసెంబ్లీలో తీర్మానించడం, తదుపరి పార్లమెంట్ కు పంపి, దేశానికి రోల్ మోడల్ గా మారిందని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని గా చూడాలని అందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు, అదే విధంగా యాత్ర లో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు 3 వ టౌన్ ఇంచార్జి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కలిమెల భద్రం,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఖమ్మం ఎంపీ రామసహాయం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్సే కృషి చేస్తోంది. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారు. రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి చిన్నచూపుతో వ్యవహరించారు. ఇంకా.. ఎన్ని ఆర్టికళ్లు మారుస్తారు..? ఇప్పటికే ఆర్టికల్ 83, 85, 172, 174 మార్చారు. ఆర్టికల్ 356 కూడా మార్చేసి.. పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. గొప్ప ప్రజాస్వామ్యం, గణతంత్ర, లౌకిక రాజ్యంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు.. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి



భట్టి విక్రమార్క మల్లు మరియు మంత్రివర్గం పర్యవేక్షణలో ముమ్మరంగాపోరాడుతామన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, ప్రముఖ భారతీయ న్యాయవాది, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా కొనియాడా రు... ఈ దేశంలో స్వతంత్ర ఉద్యమంలో ఎందరో త్యాగాలు చేసి ఈ ఈ దేశాన్ని సాధించుకుంటే కొందరు స్వాతంత్ర్య సమరంలో పాల్పంచుకోనోళ్లు అసలు దేశం కోసం పాటుపనోళ్ళు ఈరోజు దేశానికి ప్రపంచ దేశాలకు చూచిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలనే కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగట్టాలి ప్రజలకు తెలియజేయాలి ప్రజలు తెలుసుకోవాలి అదే విధంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భం గా తెలియజేస్తూ వారు వేసిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పుచ్చకాయల వీరభద్రం, ఎంపీ ఆఫీసు ఇంచార్జి కొప్పుల చంద్రశేఖర్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టీ ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వ రరావు, లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని మంజులనరేందర్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికా నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గజ్జి సూర్యనారాయణ,కామా అశోక్, నాగండ్ల శ్రీనివాస్,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, లింగాల రవి కుమార్, నగర అధ్యక్షులు నరాల నరేష్, వెనిగండ్ల సత్యనారాయణ, షేక్ పాషా, ఉమ్మినేని కృష్ణ, విప్లవ కుమార్ పటేల్, మార్కెట్ అధ్యక్షులు ఫజల్, శివరామ్, చంద్రిక,భవాని, లక్ష్మి, ప్రతిభా రెడ్డి,జ్యోతి రమాదేవి,దామా స్వరూప, పుష్ప ,జాని పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, మజీద్, సురేష్ నాయక్, సురేష్, ఖాదర్ బాబా, జాకీర్ హుస్సేన్,నరేంద్ర,దారమల్ల భాస్కర్, బండి నాగేశ్వరరావు, నారాయణ, దారమల్ల భాస్కర్, కలిమెల భద్రం, మల్లయ్య, పాషా, ఏపూరి మల్లిఖార్జునరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్ఓల ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రవేట్ హాస్పిటల్ అంబేద్కర్ పిఆర్ఓ సేవా సంఘ ఆధ్వర్యంలో ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు , భారత రాజ్యాంగ రూపకర్త , ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐఎంఏ అధ్యక్షులు కంభంపాటి నారాయణ , జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్ రాజశేఖర్ గౌడ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకు పల్లి నాగేశ్వరరావు, డాక్టర్ లు రణదేవ్, రవికుమార్, స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు . అనంతరం కేక్ కట్ చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు . ఈ ర్యాలీ మామలే గూడెం కార్యాలయం నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు . హాస్పిటల్ లో రోగులకు మజ్జిగ ప్యాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి బాలరాజు , జిల్లా అధ్యక్షుడు కాకర్లమూడి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు కళ్యాణ్ , గౌరవ సలహాదారులు వై వి రత్నం , సాగరు , శ్రీను , నాగరాజు , మంగపతి , మాజీ అధ్యక్షులు వెల్తూరి వెంకట్ , ప్రధాన కార్యదర్శి రెంటాల శివ, శశి, స్టాలిన్, సాదిక్, గుమ్మడి వీరభద్రం, వీర కుమారు, రవి, మరియు యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే.. కేసీఆర్ పదేళ్ల సుపరిపాలన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం, జడ్పీ సెంటర్, నాయుడు పేట లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావుతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ... అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సభా..? రాజకీయ సభా..?

- **పాఠశాల వేదికలో ప్రధాని పై విమర్శలా..?**
- **విద్యావ్యవస్థ కు అవమానమే...**
- **బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆగ్రహం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో నిర్వహించిన సభలో యుటిఎఫ్ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు, ఉపాధ్యాయ వృత్తి విలువలనే అపహాస్యం చేసిన చర్యగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై, ప్రధానమంత్రి పై విమర్శల వర్షం కురిపించడమే కాదు, సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలపై బహిరంగంగా తప్పుడు ప్రచారాన్ని సభలో ఉద్ఘాటించడం రాజ్యాంగ విరుద్ధమని, అధికారిక వేదికను రాజకీయ జాతరగా మలచడం అనర్హ చర్యగా ఆయన విమర్శించారు.

**– "అంబేద్కర్ గారిని మరిచి, కక్ష సాధింపు ప్రసంగమా?" –బీజేపీ నాయకుడి ప్రశ్న.**

"బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుని నిర్వహించిన సభలో, ఆయన గురించి ఒక్క పదం కూడా మాట్లాడకుండా, కేంద్రంపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం దారుణం. అంబేద్కర్ గారి ఆశయాల్ని అవమానించే విధంగా, ఆయన పేరును రాజకీయ అసహనం కోసం వాడుకోవడం అనైతికం" అని కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ %–% "ఉపాధ్యాయ వృత్తి అనేది పౌరులకు మార్గదర్శనం చేసే పవిత్రమైన వృత్తి. అలాంటి స్థానం కలిగి ఉండి, ప్రభుత్వ విధానాలపై అసత్య ప్రచారం చేయడం, విద్యార్థుల ముందే దేశానికి అవమానకరంగా మాట్లాడడం హేయకార్యం. ఇది గీత దాటి మాట్లాడిన చర్య."అన్నారు.

**"డీఈఓ సమక్షంలో జరిగింది ఇదంతా – మీ చలనం ఎక్కడ?"**

ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో జరిగిందనేది మరింత తీవ్ర ఆందోళనకర విషయం. సభలో నేరుగా ప్రధానమంత్రి పై, కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు జరుగుతున్న వేళ, సమన్వయాధికారి పాత్రలో ఉన్న డీఈఓ సైలెంట్ గానే ఉన్నారన్న ఆరోపణలు వస్తుండడం దురదృష్టకరం. కోటేశ్వరరావు ఈ పరిస్థితిని ప్రశ్నిస్తూ, "ఒక ఉపాధ్యాయుడు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వాన్ని తిడితే, సమక్షంలో ఉన్న అధికారి ఎందుకు స్పందించలేదు? ఇది బాధ్యతా రాహిత్యం కాదు మరేంటి?" అని ధ్వజమెత్తారు.

**ప్రభుత్వ ఉద్యోగికి నియమావళి లేదు?**
**నెల్లూరు కోటేశ్వరరావు తీవ్రంగా ప్రశ్నించారు**

"పబ్లిక్ వేదికపై ఉపాధ్యాయుడొకరు ప్రభుత్వ విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తే, దాన్ని అభిప్రాయ స్వేచ్ఛగా ముద్రించాలా? ఓ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవాడు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలను ఇలా అసత్యంగా ప్రస్తావించడం ఎంతవరకు సముచితం?" కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు – 370 ఆర్టికల్ రద్దు, కామన్ సివిల్ కోడ్ లాంటి అంశాలు, సర్వోన్నత రాజ్యాంగబద్ధమైన చర్చల ద్వారా, పార్లమెంట్ వేదికపై చట్టబద్ధంగా అమలులోకి వచ్చాయి. వాటిపై ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవారు బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తపరచడం నియమావళిని తుంచేసినట్లు కాదా?

**"విద్యార్థి వేదికలు విద్యకు–విద్వేషాలకు కాదు".**

"విద్యా వేదికలపై దేశ ప్రతిష్ఠను దిగజార్చే వ్యాఖ్యలు అసహన రాజకీయం సంకేతం. భవిష్యత్తు తరం ఆ వేదికలను గౌరవంగా చూసి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. కానీ ఇప్పుడు చూస్తే, నైతికతను పక్కనపెట్టి, రాజకీయ పంథా కోసం ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో జెండా ధ్వని చేస్తున్న పరిస్థితి అధోమానంగా ఉంది. యుటిఎఫ్ నాయకుడు చేసిన వ్యాఖ్యలపై, డీఈవో చర్యలు తీసుకోకపోతే, బీజేపీ కార్యాచరణ చేపట్టక తప్పదు" అంటూ నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు.

# వరంగల్ సభకు ఉత్సాహంగా కదలండి: వద్దిరాజు

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు పార్టీ కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ఏప్రిల్ 27 సభ విజయవంతాని కి గురించి దశా నిర్దేశం చేశారు. ఇచ్చారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబో తోందని ఆయన చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని,



బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాల కల్పన పై జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ సమీక్షించారు. ఆ రోజు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు



ఆవిష్కరించుకుని, వరంగల్ బయలుదేరాలని సూచించారు. తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నేతలు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శీలం కవిత, గ్రామ సర్పంచ్ రేణుక పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రాయుడు డా. బి.ఆర్. అంబేడ్కర్...

- **బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నవ భారత నిర్మాణంలో అత్యంత విలువైన రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కొనియాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ పరిధి ఖమ్మం నగరం లో సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్య



నారాయణతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... మన రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము అన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, మరియు విద్యా ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన త్యాగాలు, తత్త్వాలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, విజయ రెడ్డి, రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, అచటి కోటేశ్వర రావు, కందుల శ్రీ కృష్ణ, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర జల సంఘం అవార్డుల్లో సంచలనం

- పేరూరు సైట్‌కు జాతీయ స్థాయి ప్రథమ బహుమతి
- హైడ్రోలాజికల్ పరిశీలన నిర్వహణలో అత్యుత్తమ ర్యాంక్
- హర్షం వ్యక్తం చేస్తున్న పేరూరు సైట్ ఉద్యోగులు





**న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర జల సంఘం ప్రకటించిన అవార్డుల్లో సంచలనం సృష్టిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని పేరూరు సైట్‌కు జాతీయ స్థాయి ప్రథమ బహుమతి వరించింది. హైడ్రోలాజికల్ పరిశీలన నిర్వహణలో అత్యుత్తమ ర్యాంక్ దక్కడంతో పేరూరు సైట్ ఉద్యోగులు, ఉన్నతాధికారులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలో గోదావరి నదిపై ఉన్న పేరూరు (జిడిఎస్ క్యూ) వద్ద కేంద్రీయ జల సంఘం స్థలం, హైడ్రోలాజికల్ పరిశీలన బృందం స్థలాల నిర్వహణపై నిర్వహించిన దేశవ్యాప్త పోటీలో ప్రథమ బహుమతిని సాధించి విశేష గౌరవాన్ని అందుకుంది. నిర్వహణ, ఆపరేషన్‌లో అత్యుత్తమమైన వాటిని గుర్తించేందుకు కేంద్రీయ జల సంఘం తొలిసారిగా నిర్వహించిన ఈ పోటీలో దేశవ్యాప్తంగా ఎంపికైన 28 సైట్లలో పేరూరు సైట్ ప్రత్యేకంగా నిలిచింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక మంచి విశేషం కావడం గమనార్హం. ఈ పోటీ లక్ష్యం, హైడ్రో-మెటియోరాలజికల్ సైట్ల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్న కేంద్రీయ జల సంఘం సిబ్బంది, అధికారుల కృషిని ప్రోత్సహించడం, ఉత్తమ నిర్వహణ పద్ధతులను ప్రదర్శించడమేనని కేంద్ర జలసంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ పురస్కారం ఏప్రిల్ 14, 2025న న్యూఢిల్లీలోని కేంద్రీయ జల సంఘం లైబ్రరీ భవనంలోని ఆడిటోరియం హాల్‌లో జరిగిన 80వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రదానం చేశారు. ఇదే రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కూడా కావడం మరో విశేషం. కేంద్రీయ జల సంఘం చైర్మన్ ముకేష్ కుమార్ సిన్హా బహుమతిని విజేతలకు అందించారు. ఈ బహుమతిని నిత్యానంద ముఖర్జీ, చీఫ్ ఇంజినీర్, కేజీబీఓ హైదరాబాద్‌బీ శ్రీనివాసు బైరి, సూపరింటెండింగ్ ఇంజినీర్, గోదావరి సర్కిల్‌బీ వెంకటేశ్వర్లు ఎలగందుల, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అప్పర్ గోదావరి డివిజన్,హైదరాబాద్‌బీ డి. చైతన్య, సబ్ డివిజనల్ ఇంజినీర్, మిడ్ గోదావరి సబ్ డివిజన్, వరంగల్‌బీ మరియు శ్రీ రాము కుమార్, జూనియర్ ఇంజినీర్, సైట్ పేరూరు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఎలగందుల ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అప్పర్ గోదావరి డివిజన్,హైదరాబాద్, మాట్లాడుతూ ు "ఈ తొలి అంతర్-సైట్ పోటీలో ప్రథమ బహుమతి అందుకోవడం మా డివిజన్‌కు గర్వకారణం. ఈ గౌరవం మా బృందం చేసిన అంకితమైన శ్రమకు మరియు కృషికి నిదర్శనం. ముఖ్యంగా చైతన్య, ఎస్‌డిఈ, వరంగల్, రాము కుమార్, జేఈ, పేరూరు తో పాటు, పి. మురుగరాణి, ఏఈఈ, యూజీడీబీ అకుల సాయిప్రణీత్, జేఈ (హెచ్ క్యూ), యూజీడీబీ కేజీఆర్ డబ్ల్యు క్యూ ల్యాబ్‌కు చెందినఏఆర్‌ఓలు, ఎస్ ఆర్ ఏ ఉబీ మరియు మండల సందీప్, జేఈ (హెచ్ క్యూ), ఎంజీఎస్ డీలు కీలక పాత్ర పోషించారు." అలాగే, ఆయన నిత్యానంద ముఖర్జీ, సీఈ, కేజీబీఓ శ్రీనివాసు బైరి, ఎస్ ఈ, గోదావరి సర్కిల్ కు వారి మార్గదర్శకతకు మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పేరూరు సైట్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఈ విజయం కృషి వృథా కాదని నిరూపించింది. జీఎస్ డీ మరియు యూజీడీ నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన సైట్ సిబ్బంది, డ్రైవర్లకు కూడా మనఃపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- మాజీ ఎంపీ నామ
- లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికి మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్‌గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలిసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ అతిథి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయం మహోన్నతమైంది

- టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న సామాజిక సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితుల అభ్యున్నతకే నిరంతరం శ్రమించిన సమాజంలో పేరుకుపోయిన అసమానతలు తొలగి పోవాలంటే విద్య ద్వారానే సాధ్య పడుతుందని భావించి, వారికీ రిజర్వేషన్స్ విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో కూడా కల్పిస్తానే సమాజంలో అసమానతలు లేకుండా జీవిస్తారు అని తలంచి దాని కొరకు తన ఆరోగ్యాన్ని తన కుటుంబాన్ని త్యాగం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని ఈరోజున టీజీఓ భవనం నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర సెక్రటరీ జనరల్ గౌరవనీయులు ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆనాడు సమాజంలో దళితులు బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పించాలంటే తప్పనిసరిగా రిజర్వేషన్స్ కావాలని, వాటి ద్వారానే వారు అభ్యున్నతి సాధిస్తారని ,అటు దేశ స్వతంత్రం కోసం ఉద్యమంలో పాల్గొంటూ తన జాతి కోసం నిరంతరం పోరాడిన నాయకుడు మన అంబేద్కర్ గారు .. వారి ఆశయాలను తప్పనిసరిగా టీజీవో సంఘం మరియు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అసమానతలు లేని సమాజం కోసం ,ప్రతి వారి హక్కుల కోసం పోరాడుతామని తెలియజేసినారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనె దన శ్రీనివాసరావు (బుల్లెట్) జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ , టీజీఓ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ టీజీఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ టిజిఓ మహిళ కార్యదర్శి సుధారాణి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్ బాలాజీ తాజుద్దీన్ తమ్మిశెట్టి శ్రీనివాస్ డాక్టర్ నాగేశ్వరరావు మోదుగు వెంకట్ తెలంగాణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు డాక్టర్ డి బంగారి తెలంగాణ ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు సింహాచలం జిల్లా అధ్యక్షురాలు ప్రమీలరాణి కార్యదర్శి నాగేశ్వరరావు జయప్రకాష్ రామయ్య నాగేందర్, తెలంగాణ గెజిటెడ్ గ్రంథా పాలకుల జిల్లా అధ్యక్షులు నక్క ప్రవీణ్ బాబు కార్యదర్శి ఫణికుమార్ మోహన్ కవిత, జిల్లా నాయకులు శంకర్ భరత్ సతీష్ రెడ్డి రమణ చైతన్య జిల్లా అధ్యక్షులు కొండ వినోద్ బాబు కార్యదర్శి గుమ్మడి మల్లయ్య టీజీఈ జేఏసీ డిస్ట్రిక్ జాయింట్ సెక్రెటరీ అంతోటి తిరుపతిరావు మురళి కృష్ణ శ్రీకాంత్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు యాకయ్య కాశయ్య కిరీటి రాంబాబు తదితరులు పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మడి మల్లయ్య అంబేద్కర్ గారి జీవితచరిత్ర నీ తెలియజేసే పాట పాడి అందరినీ అబ్బురపరిచాడు.